నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం 25, జనవరి 2026

భద్రాచలం,పాల్వంచ నుండి
మేడారం కు ప్రత్యేక బస్సులు



4 లో..

# " సేవా సంపన్నులు "

## కనుకుంట్ల దంపతులు

2 లో..



- శోధిస్తాడు - సాధిస్తాడు - సేవ చేస్తాడు
- ఆ ఆ డివిజన్ లలో కనుకుంట్లకు తిరుగులేదు
- కాంగ్రెస్ లో చేరికతో అ పార్టీ లో రాజకీయాలు మారనున్నాయా!?
- కార్పొరేషన్ ఎన్నికల్లో కనుకుంట్ల కుమార్ ప్రభావం పడనుందా!
- కార్పొరేషన్ లో కాంగ్రెస్ బలోపేతమవుతుందా
- కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లో కుమార్ నెగ్గగలడా
- కార్పొరేషన్ ఎన్నికల్లో కుమార్ దంపతులిరువురు బరిలో ఉంటారా!



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - తోటి మనిషికి సేవ చేయడంలో ఆత్మ సంతృప్తిని వెతుక్కునే వారు కొంతమంది మాత్రమే మనలోనే కనిపిస్తుంటారు. అటువంటి వారే ఆ ఇద్దరు కనుకుంట్ల కుమార్ దంపతులు.ఆ ఇద్దరిది ఒకే మార్గం సమాజాన్ని నందనవనం చేయటమే. తెలుగుదేశం పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ కౌన్సిలర్లు కనుకుంట్ల కుమార్ దంపతులు కాంగ్రెస్ లో చేరికతో ఆ పార్టీలోని రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకున్నాయా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసిన ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి నేతృత్వంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన విషయం పాఠకులకు విధితమే. సింగరేణి సంస్థలో ఉద్యోగం చేస్తూ తొలి నుంచి కనుకుంట్ల సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీలో చురుకైన పాత్ర పోషించారు.

## అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్..!



- పేదల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి పొంగులేటి
- 109 మందికి రూ.38.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

2 లో..

## మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు
- కార్యకర్తలే పార్టీకి బలం :
- మచ్చ నాగేశ్వరరావు
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- తాటి వెంకటేశ్వర్లు

2 లో..



అశ్వారావుపేట ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్) - మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సత్యసాయి కళ్యాణ మండపంలో శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో

## నేటి దినపత్రిక సూర్య డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ



మంత్రి తుమ్మల



కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి

8 లో..

# మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం



ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల మరియు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ వంటి



పనులు ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని పెంచాయని వివరించారు. పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేల్లో అశ్వారావుపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని, త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇక్కడ పర్యటించే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల విజయం కోసం కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకుల మధ్య సంపూర్ణ సమన్వయం ఉందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో జరిగిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అశ్వారావుపేట గడ్డపై మళ్ళీ గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కార్యకర్తలను కోరారు. అదేవిధంగా, నాయకులందరూ కలిసి ఇటీవల మరణించిన కొల్లి కిరణ్ తండ్రి లాజర్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. లాజర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, ఆ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా చిక్కం గోపాల్ కృష్ణ నివాసానికి వెళ్లి, స్థానిక ఎన్నికల వ్యూహాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సంపన్నులు : కనుకుంట్ల దంపతులు

ఈ క్రమంలోనే కొత్తగూడెం మున్సిపాలిటీకి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. మున్సిపల్ ఎన్నికల్లో ఒక వార్డ్ లో పోటీ చేయించేందుకు ఆ పార్టీ ఆయనను ఎంపిక చేసింది. ఈ క్రమంలో 2005 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కనుకుంట్లను మాత్రమే ఎన్నికల బరిలో దింపేందుకు సిపిఐ పార్టీ రంగం సిద్ధం చేసింది. అయినా కనుకుంట్ల తాను ఒక్కడినే కాదు, తన సతీమణి వెంకటరమణకు కూడా టిక్కెట్ కేటాయించాలని ఆ పార్టీ నాయకులు పై ఒత్తిడి తీసుకొచ్చారు. అందుకు సిపిఐ పార్టీ నాయకులు అంగీకరించలేదు. అయినప్పటికీ సిపిఐ పార్టీ అభ్యర్థిగా హనుమాన్ బస్తి ఏరియాలో ఆయన ఎన్నికల బరిలో దిగారు. పార్టీ నిర్ణయాలను కాదని కనుకుంట్ల తన సతీమణి వెంకటరమణ అదే ఏడాదిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బూడిదగడ్డ ఏరియా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారు. ఆ ఎన్నికల్లో అందరూ ఊహించిన విధంగానే ఇరువురు విజయం సాధించారు. అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన వెంకటరమణ కూడా సిపిఐ పార్టీలో చేరి ఆ పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. అంతటితో ఆగకుండా ఆ మరుసటి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తిరిగి బూడిదగడ్డ ప్రాంతంలోని వార్డులో ఎన్నికల బరిలో దిగారు. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో ఎవరు ఊహించలేని పరిస్థితి నెలకొన్న సమయంలో పార్టీ మారేందుకు ఆనాడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సింగరేణి ఉద్యోగిగా రిటైర్ అయిన అనంతరం పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏఐటియూసి కార్యకర్తగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారన్న సందేహం లేదు. కొత్తగూడెం మున్సిపాలిటీ వ్యాప్తంగా రాజకీయాలను నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడయ్యారు. కనుకుంట్ల కుమార్ కు రాజకీయ చరిత్ర కలిగి ఉండటాన్ని గమనించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీలో చేర్చుకునేందుకు చేసిన ప్రయత్నం సఫలమైందనే చెప్పాలి. ఆ పార్టీలో కొత్తగూడెం నియోజకవర్గం అంటే "కోనేరు" ఉన్న సమయంలో కనుకుంట్ల పార్టీలో చేరి బలోపేతం చేసేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. అనేక రకాలుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించి ఆ పార్టీ అధినాయకుల మనసుల్లో చెరుపు లేని ముద్ర వేయించుకున్నారు. ఇలా కొనసాగుతున్న నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకురావడానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఆ పార్టీ అగ్ర నాయకులు రాష్ట్ర మంత్రులు సైతం పావులు కదుపుతున్నారు. దీనిని ఆసరా చేసుకొని ఆ పార్టీ నాయకులు కనుకుంట్ల కుమార్ కు ఉన్న రాజకీయ చరిష్మా ను ఉపయోగించుకునేందుకు చేసిన ప్రయత్నమే కనుకుంట్ల కుమార్ దంపతులను పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కనుకుంట్ల ప్రభావం ఎక్కువగానే ఉండవచ్చునని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో ఉన్న గ్రూపు రాజకీయాల్లో కనుకుంట్ల కుమార్ ఏమాత్రం నెగ్గగలడో వేచి చూడాల్సిందే.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే ను స్థానిక జూనియర్ కాలేజీలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, చదువు ప్రాముఖ్యత, ఆరోగ్యం, పోషణ, బాల్య వివాహాల నివారణ గురించి ఐసిడిఎస్ బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ కుమారీ, సూపర్వైజర్ రోహిణి, సక్కుబాయి ప్రిన్సిపాల్ రామలింగేశ్వర రావు , లెక్చరర్స్, అంగన్వాడి టీచర్స్ మాధవి, ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్..!



బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**– సాగు, తాగునీటిలో అగ్రగామి..**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలు, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేయాలని కోరారు.

**– అంకితభావంతో పనిచేయాలి..**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలు

**-ఎంపీ వద్దిరాజుకు అపూర్వ స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు**







కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)–జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఎం.పి. వద్దిరాజు రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా, అట్టహాసంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నుంచి ఖమ్మం, ఆ తర్వాత కొత్తగూడెం విచ్చేయగా పోస్టాఫీసు సెంటరులో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు,ఆయన కుమారుడు రాఘవ, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి తదితర ప్రముఖులు భారీ క్రేన్ సాయంతో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ చేరుకున్నారు. ఎంపీ రవిచంద్ర జన్మదినం సందర్భంగా పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేశ్వర రావు,రాఘవ తదితరులు ఎంపీ రవిచంద్ర చేత భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ బి ఆర్ ఎస్ హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కోతగూడెం పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణం, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి అనేక పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, వనమా రాఘవేంద్రరావు నాయకత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో అమలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి చర్యలకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజును పార్టీ నాయకులు కనకేష్ పటేల్,రాజు గౌడ్,కాపు కృష్ణ, నవతన్,డిష్ నాయుడు, శాంతినాయక్, అన్వర్ పాషా,చందూనాయక్, గోవాడ గుణచరిత్ తదితరులు శాలువాలతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, బత్తుల వీరయ్య, కాపు సీతాలక్ష్మి, ఎస్.కె. అన్వర్ పాషా, మాజీ ఎం.పి.పి బాధావత్ శాంతి, కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, డిష్ నాయుడు, మాజీ కౌన్సిలర్లు రుక్మేందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, నవతన్, బత్తుల శ్రీనివాస్, ఎండి. హైమద్, బొందుల శ్రీధర్, శ్రీకాంత్, కన్ని, బట్టు మంజుల, కరాటే శ్రీను, సురేందర్, ఎం.డి. గౌస్, కొయ్యాడ శ్రీను, ఆవుసూరి చంద్రయ్య, పల్లపు రాజు, పిల్లి కుమార్, పురుషోత్తం (బుడ్డి), పోచాల మహేష్, మామిడి శ్రీను, తాండ్ర శ్రీను, ఆనంద్, రాంబాబు, కాంపెల్లి కనకేష్, బత్తుల మధుచంద్, ముత్యాల ప్రవీణ్, బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అధ్వానంగా జంగారెడ్డిగూడెం రహదారి



**అశ్వారావుపేట, ఆర్ సి సూర్య( మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం రహదారి అధ్వానంగా మారిందని నిరసిస్తూ శనివారం స్థానిక వ్యాపారులు నిరసన చేపట్టారు. రింగ్ రోడ్డు సెంటర్లో బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డు అస్తవ్యస్తంగా మారి దుమ్ము ధూళి వస్తుండటంతో అటు వాహనదారులు, ఇటు దుకాణదారులు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టి తమను కాపాడాలని డిమాండ్ చేశారు.

### -దుమ్ము ధూళి నుండి విముక్తి కల్పించండి
### – జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ దేగల రాము డిమాండ్

అశ్వారావుపేట పట్టణంలో సెంట్రల్ లైటింగ్ మరియు రహదారి పనుల జాప్యం వల్ల వ్యాపారస్తులు, ప్రజలు దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేగల రాము ఆవేదన వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు దుమ్ము సమస్య వేధిస్తూనే ఉందని, రింగురోడ్డు పనులను గాలికొదిలేయడం వల్ల అటు వ్యాపారాలు దెబ్బతిని ఇటు ప్రజల ఆరోగ్యం పాడవుతోందని మండిపడ్డారు. అధికారులు తక్షణమే స్పందించి రింగురోడ్డు పనులు పూర్తి చేయాలని, నిధులు లేకపోతే రోడ్డును వన్వే చేసి ప్రజలకు ఈ దుమ్ము నరకం నుండి విముక్తి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

-రోడ్ల దుస్థితిపై రామకృష్ణ ఆవేదన

మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల దుస్థితిపై స్థానిక రామకృష్ణ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ఇక్కడ విధుల్లో ఉన్న ఆయన, రోడ్ల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని ఆవేదన చెందారు. ముఖ్యంగా రోడ్లపై డివైడర్లు ఏర్పాటు చేసినప్పటి నుంచి సమస్య మరింత జటిలమైందని, వాహనాలు వెళ్లేటప్పుడు వచ్చే దుమ్ము పొగమంచులా కమ్మేస్తుండటంతో ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ ప్రజలు బయటకు వచ్చి ఏదైనా వస్తువు కొనాలన్నా లేదా రోడ్డుపై నడవాలన్నా భయపడే పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. స్థానికులు ఇంతటి కాలుష్య కోరల్లో ఎలా జీవిస్తున్నారో అర్థం కావడం లేదని, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. తాను ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిని కాకపోవడం వల్లే సంయమనం పాటిస్తున్నానని, లేదంటే అధికారులను గల్లా పట్టి నిలదీసేవాడినని ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు.

-రోడ్డు పనుల జాప్యంపై స్థానికుల నిరసన, దుమ్ముతో ఊపిరి ఆడని పరిస్థితి

గత కొంతకాలంగా కొనసాగుతున్న రోడ్డు పనుల వల్ల స్థానిక ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ముఖ్యంగా రోడ్డుపై విపరీతంగా పేరుకుపోయిన దుమ్ము వల్ల శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా మారిందని, కనీసం దుమ్ము లేవకుండా నీళ్లు చల్లించే బాధ్యత కూడా అధికారులు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డును ఒకవైపు మూసివేసి పనులు చేస్తున్న సమయంలో కనీసం వన్ వే సౌకర్యం కల్పించకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎటువంటి మార్పు రాలేదని, ఇప్పటికైనా స్పందించి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మనుషులు చనిపోయే పరిస్థితి వస్తుందని, తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని మీడియా ముఖంగా వారు కోరారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే ను స్థానిక జూనియర్ కాలేజీలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, చదువు ప్రాముఖ్యత, ఆరోగ్యం, పోషణ, బాల్య వివాహాల నివారణ గురించి ఐసిడిఎస్ బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ కుమారీ, సూపర్వైజర్ రోహిణి, సక్కుబాయి ప్రిన్సిపాల్ రామలింగేశ్వర రావు , లెక్చరర్స్, అంగన్వాడి టీచర్స్ మాధవి, ధనలక్ష్మి,పాల్గొన్నారు.

## దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించిన సర్పంచ్ సంధ్య





అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)–మండలపరిధిలోని మొండికుంట పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి వెంబడి కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు, దుకాణాల ఆక్రమణలపై గ్రామ పంచాయతీ పాలకవర్గం కఠిన నిర్ణయాలకు సిద్ధమైంది. దుకాణాల యజమానులతో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిన సర్పంచ్ మర్రి సంధ్యారాణి, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న దుకాణాలు ఆర్అండ్బీ రోడ్డుకు అతి సమీపంలో నిర్మాణాలు చేపట్టడం వల్ల ఇప్పటికే అతి రద్దీగా మారిందని, బాటసారులు, వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ పైకప్పులు, కట్టడాలు, రోడ్డు క్లియరెన్స్ లేకుండా బట్టలు కట్టడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ఆమె అన్నారు. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకే పాలకవర్గం ఏకగ్రీవంగా కీలక తీర్మానం చేసినట్లు వెల్లడించారు. ప్రధాన రహదారికి 40 అడుగుల లోపు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, అలాగే రోడ్డు క్లియరెన్స్ లేకుండా పైకప్పులు, షెడ్లు, క్లాత్ హ్యాంగింగ్?లు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మొదటి తప్పుకు రూ.1,000 జరిమానా,రెండో తప్పుకు రూ.2,000 జరిమానాతో పాటు అక్రమ నిర్మాణాల కూల్చివేత తప్పదని హెచ్చరించారు. ఈ నిబంధనలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి కచ్చితంగా అమల్లోకి వస్తాయని, ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆమె తేల్చి చెప్పారు. గ్రామ అభివృద్ధి, రోడ్డు భద్రత దృష్ట్యా దుకాణాల యజమానులు, ప్రజలు బాధ్యతాయుతంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ చలమల్ల శివారెడ్డి, పాలకవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి కొండ బత్తుల ఉపేందర్, గుత్తికొండ పాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ కళాశాలలో ఒక ఇంటరాక్టివ్ సెషన్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అస్వరావుపేట 1990 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అదే బ్యాచ్?కు చెందిన డా. జె.హేమంత్ కుమార్ ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, కళాశాలతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఆ బ్యాచ్ టాపర్ అయిన వి.వి. వెంకట రమణ ప్రస్తుతం కెనడా దేశంలోని సస్కాచువాన్ ప్రావిన్స్లో లైవ్స్టాక్ విభాగం హెడ్గా పనిచేస్తున్నారు. ఆయన తన జీవిత అనుభవాలు మరియు కెనడాలోని వ్యవసాయ రంగంపై సమాచారం పంచుకొని ప్రస్తుత విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న బి. వీరయ్య, రంధీర్ రెడ్డి తమ ఉద్యోగ జీవన ప్రయాణం, వ్యవసాయ శాఖలో పనిచేసిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అదే బ్యాచ్?కు చెందిన వ్యాపారవేత్త మల్లికార్జున కళాశాల నుంచి వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి 'ఏజిస్' సంస్థను స్థాపించిన తన ప్రయాణాన్ని వివరించి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న నాగేశ్వర్ రెడ్డి కూడా తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్లో అసోసియేట్ డీన్ కూడా పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కెరీర్ ప్రణాళికలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం ముగింపులో పూర్వ విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్ స్కీములను ప్రజలు వినియోగించుకోవాలి

### -సర్పంచ్ వగ్గేల రాధ.

ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–పోస్టల్ ఇన్సూరెన్స్ స్కీములను ప్రజలు వినియోగించుకోవాలని కమలాపురం సర్పంచ్ వగ్గేల రాధ తెలిపారు. శనివారం మండల పరిధిలోని కమలాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్పంచ్ వగ్గేల రాధ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను గ్రామ పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామీణ పేదలు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, సుకన్య యోజన, ప్రమాద బీమా తదితర పథాకలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టు మాస్టర్ రేపాక శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్మికుడు వాగ్గేయ దారయ్య, గ్రామస్తులను బడిసె వసంత, లక్ష్మీ, ముదిగొండ విజయలక్ష్మి,రాధ,నాగ భవాని,సిందూ, వెంకటేశ్, పోతయ్య, వగ్గేల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## విజయలక్ష్మి నగర్ జిపి సమస్యలను పరిష్కరించాలి



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మండలం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు ఆధ్వర్యంలో పాలకవర్గం ఏరియా జయం కృష్ణయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ సింగరేణి పుట్టిన ప్రాంతం ఇల్లందు గతంలో అనేక అండర్ గ్రాండ్ మైన్ ఉన్నా ఈ ప్రాంతాలో జెకే–5 కొనసాగింపు ఓపెన్ కాస్ట్ పై ఆధారపడి ఉన్నాదని, ఆనాడు వాణిజ్య, వ్యాపార సముదాయలకు కేంద్రంగా కళకళ లాడిన ఈ ప్రాంతం, నేడు అన్ని కోల్పోయి ఉనికి కోసం పోరాటం చేస్తూ వేలవేల పోతున్నదని అన్నారు. గతంలో సింగరేణి సంస్థ ఉమ్మడి రొంపెడ్ గ్రామ పంచాయితీ ఉన్నప్పుడు సింగరేణి క్వార్టర్స్, విజయలక్ష్మి నగర్, భూపేష్, నగర్, శేషగిరి బస్తీ, ప్రాంతాల్లో త్రాగునిరు, పారిశుద్ధ్యం, ఇతర అవసరాలు తీర్చేవారనీ, ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు దాదాపు సింగరేణి మాజీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారనీ అన్నారు. సింగరేణి సంస్థ పాత పద్ధతిలో శానిటేషన్ పనులకు సంస్థ పారిశుద్ధ్య కార్మికులు పంపవలసిందిగా కోరారు. అదేవిధంగా పాడైన పైప్లైన్ పునర్వ్యవస్థీకరించి నూతన పైప్లైన్ ద్వారా ప్రజలకు నీటిని అందించాలనీ,భూపేష్ నగర్ లో అంగన్వాడీ భవనం కోసం స్థలం కేటాయించాలి అని కోరారు. పై విశాలపై జియం సనుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ పూనెం వెంకటేష్, రెంటల సదా, గుగులోత్ మల్లిక, దారావత్ వసంత పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె







ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా ముందుగా కొత్తగంగారం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన సుంకిపాక శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి మంజూరయ్యే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించి ఇంటిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంజా రమేష్ ని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. తదుపరి పాత గంగారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మిడియం ముత్యాలు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం తాళ్లపాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు అందించి రైతులకు అండగా నిలిచారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండోవ రోజు విజయవంతమైన బహుజన చైతన్య యాత్ర



ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)-రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ చేస్తూ ఇల్లందులో నిర్వహిస్తున్న బహుజన చైతన్య యాత్ర రెండో రోజు చేరుకుంది. పట్టణంలోని రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు, ఏడు వార్డుల్లో చైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బీసీ కులాల జేఏసీ ఇల్లందు ఏరియా నాయకులు దండ రామచంద్రరావు, బానాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అగ్రవర్ణాల స్వార్థ ప్రయోజనాల కోసం బీసీ కులాలను పావులా వాడుకుంటున్నారని, ప్రతి బిసి కులస్తుల్లో చైతన్యం వచ్చిన నాడే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయా రంగాలలో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడంతో అగ్రవర్ణాల వారికి ఊడిగం చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా బీసీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించాలని అన్నారు. ఇల్లందులోని 24 వార్డుల్లో బీసీ అభ్యర్థులు రంగంలో ఉంటారని, నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రతి వార్డులో బీసీ అభ్యర్థులు ఎంపిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ సభ్యులు మునాఫ్, కిరణ్, రాజు, కోడి రాజేందర్, బాలకృష్ణ, మామిడి శివ, కోటగిరి రాజేందర్,ఊస కోయిల రాజేశ్వరరావు, మధు, స్వామి, బండి సతీష్ ,శనిగరపు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉల్లాసభరితంగా రెండో రోజు క్రీడలు

**-ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్**







పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచలో కిన్నెరసాని క్రీడా మైదానంలో గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఎ భద్రాచలం , ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండవ రోజు క్రీడా పోటీలను ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో బిజి బిజి గా ఉంటూ గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కోసం ఈ క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు ఆడిన ఆటలు అందరిని ఆకర్షించాయని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనేది నేడు జరిగిన ఆటలే నిదర్శనం అని అన్నారు. అందరితో కలిసి ఆటవిడుపుగా సరదాగా ఆడటం మనసుకు చాలా ఉల్లాసం కలిగిందని, ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ కలిసి వారికి నచ్చిన క్రీడలలో పాల్గొని ప్రతి ఒక్కరు గెలవాలని తపనతోనే ఆడారని అన్నారు.ఏ పి ఓ జనరల్ డేవిడ్ రాజ్,ఐటిడిఏ భద్రాచలం డిప్యూట్ డైరెక్టర్ అశోక్ క్రీడాకారులను ఉత్సాపరిచారని,మానసిక శారీరక ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కొరకు ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. ఐటిడిఎ పిఓ గా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నానని, జాతీయస్థాయిలో గిరిజన విద్యార్థులు క్రీడలో రాణించడానికి నా వంతు సహకారం అందిస్తున్నానని, ఉద్యోగులను ఉత్సాపరడం కోసం ఈ క్రీడలు నిర్వహించానని, వారితోపాటు క్రీడలలో పాల్గొనడం వలన నేను చదువుకున్న రోజులు గుర్తుకు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం వలన ఈ క్రీడలు విజయవంతం అయ్యాయని అందుకు సహకరించిన క్రింది స్థాయి సిబ్బందిని మొదలుకొని పై స్థాయి వరకు అందరికీ అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. వివిధ క్రీడలలో గెలుపొందిన పురుషులు, మహిళలు వాలీబాల్ లో పురుషులలో మొదటి బహుమతి, టీం-బి భద్రాచలం టీం సి ద్వితీయ బహుమతి.మహిళలో ప్రథమ బహుమతి దమ్మపేట బిటీం, ద్వితీయ బహుమతి ఏ-టీం.టెన్నికాయిట్ లో ప్రథమ బహుమతి భద్రాచలం బీ టీం పురుషులు, ద్వితీయ బహుమతి ఖమ్మం బి టీం,50 మీటర్స్ రన్ పురుషులు మొదటి స్థానం దశరథ్, రెండవ బి సేన ఖమ్మం, 3వ స్థానం, రాకేష్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి విజయలక్ష్మి, భద్రాద్రి, ఖమ్మం ఏసిఎంఓ లు రాములు, కె.రమేష్, దమ్మపేట ఏటీడీవో చంద్ర మోహన్,ఇల్లందు భారతి దేవి, వైరా పి రమేష్,ఖమ్మం సత్యవతి, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, సహచర ఏఎస్ఓ లు కె.వెంకట్ నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, పిజి హెచ్ఎం లు, ఉపాధ్యాయులు, పిడి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే







ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- 77వ గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు. ఏ.జి.శివ ప్రసాద్, (అడిషనల్ మేనేజర్ ) -- జె.కె.5.ఓ.సి. (ఏరియా ఉత్తమ అధికారి), గుగులోత్ భవ్ సింగ్ -జనరల్ అసిస్టెంట్ -కె.ఓ.సి. (ఉత్తమ సింగరేణియన్) వీరిని కొత్తగూడెంలో సంస్థ సియం.డి కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సన్మానము చేయడం జరుగుతుంది. పింగళి యుగేందర్ - ఏరియా వర్క్ షాప్ (ఉత్తమ ఉద్యోగి), భానోత్ బాలాజీ - కన్వేయర్ ఆపరేటర్, కె.ఓ.సి- 2 (ఉత్తమ ఉద్యోగి), అజ్మీరా ఉపేందర్- జనరల్ అసిస్టెంట్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి),ఎలసాని మౌనిక -జూనియర్ అసిస్టెంట్ , పర్సనల్ డిపార్ట్ మెంట్ (ఉత్తమ ఉద్యోగిని) తమ ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక 24 ఏరియా లోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో నిర్వహించబడే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానం చేయబడునని, కావున ఉద్యోగులంత వారి కుటుంబ సభ్యులతో హాజరు కావాలిని కోరారు.








# శ్రీ కుసుమ హరినాథ్ బాబా కుసుమ కుమారి దేవిల లీలా "కళ్యాణం" మహోత్సవం

భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం రంగనాయకుల గుట్ట పై వెంచేసీ ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా వారి దేవస్థానంలో ఆదివారం శ్రీ స్వామి వారి కళ్యాణం ఉదయం:-10. గంటలకు అత్యంత వైభవంగా జరుగును కళ్యాణం తదుపరి "అన్నదానం" కలదు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరు ఈరోజు దేవస్థానం పాలకమండలి సమావేశంలో తెలియపరచడం జరిగింది ఈ సమావేశంలో శ్రీ కుసుమ హరినాథ్ బాబా వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ యక్కటి శ్రీనివాసరావు. డైరెక్టర్లు తంబళ్ల కృష్ణార్జునరావు. అర్చకులు శ్రీరంగం నరసింహ చార్యులు. డైరెక్టర్లు పునుగుపాటి సీత. తంగేళ్ల సుజాత. ఆలయ సిబ్బందిపాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 25 జనవరి 2026

# ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఆన్లైన్లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించిన రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటక రాష్ట్రం లోని బెంగుళూరు సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపారం వేత్త కు ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపో యిన కేసులో సైబర్ నిందుతులు మధు (38. సం) రూప (36 సం) జాయింట్ అక్కౌంట్ కి 7 లక్షల వెళ్లినట్లు తెలిపారు. మరో కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 9 లక్షలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులోనిందుతుడు సెంథిల్ కుమార్ (46సం) అక్కౌంట్ కు 25 వేల రూపాయిలు వెళ్లినట్లు పేర్కొన్నారు.



ముగ్గురు నిందుతులను బెంగుళూరు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, CH.R.V. ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు రజీజిత్ కుమార్ , విజయకుమార్ లను,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ రావు , నాగేంద్రమ్మ,సుప్రియా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ అభినందించారు.

# బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి: సత్తుపల్లి ఇన్స్పెక్టర్






సత్తుపల్లి -సూర్య మేజర్ న్యూస్...
ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు. కావాలని, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో శనివారం సత్తుపల్లి పట్టణంలోని జీవి షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి వాణిజ్య,వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న వారికి కూడ తమవంతు భాధ్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు

## ప్రముఖ అంతర్జాతీయ సంస్థ కాన్సెంట్రిక్స్‌తో

# యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం









ఖమ్మం (సూర్య బ్యూరో):
అమెరికాలోని కాలిఫోర్నియా కేంద్రంగా నిర్వహించబడుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐ.టీ., ఐ.టి, అనుబంధ సేవల సంస్థ కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి, విద్యార్థుల సమక్షంలో ఈ అంగీకారానికి వచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ కు దీటుగా ఖమ్మంకు అంతర్జాతీయ సంస్థలను పిలిపించి తమ విద్యార్థులకు ప్రపంచ ఆధునిక, సాంకేతిక పోకడలపై అవగాహనా కలిగించటం అటానమస్ గా తమ భాధ్యత అని గుర్తుచేసారు."క్యాంపస్ టు కార్పోరేట్" అనే అంశంతో నిర్వహించిన సదస్సులో సంస్థ సీనియర్ హెచ్.ఆర్. మేనేజర్ డి. సందీప్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఏఐ వల్ల ఉద్యోగాల కొరత ఏర్పడదని, ఉద్యోగ స్వభావం మాత్రమే మారుతుందని తెలిపారు. కృత్రిమ మేధ మానవ మేధస్సులో ఒక చిన్న సృష్టి మాత్రమేనని, ఏ కృత్రిమ మేధస్సు కూడా మానవ మేధస్సును మించినవి కావని తెలిపారు. మారుతున్న కాలాన్ని బట్టి మనుషులు, ముఖ్యంగా విద్యార్థుల ఆలోచనలు మారాలని అప్పుడే అందివచ్చే అవకాశాలను సద్వినియోగపరచుకుంటారని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ ఫార్చూన్ 500 కంపెనీలైన అమెజాన్, నెట్ఫ్లిక్స్, ఊబర్, ఫ్లిప్ కార్ట్ వంటి సంస్థలే కాకుండా సుమారు 2000 కంపెనీలు క్లయింట్స్ గా కలిగిన కాన్సెంట్రిక్స్ తమ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అవగాహనా ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్ షిప్స్, వర్క్ షాప్స్ మరియు ఉద్యోగ అవకాశాలకు అంగీకారం కుదిరిందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని అంతర్జాతీయ సంస్థలతో తమ కళాశాల ఎం.ఓ.యు లు చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ సీనియర్ హెచ్.ఆర్. డి. సంతోష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్. ఇన్నోవేషన్ భాద్యులు డా. యమ్. మురళీ మోహన్, వివిధ విభాగాల హెచ్ ఓడిలు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా. జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు





సత్తుపల్లి -సూర్య మేజర్ న్యూస్...
డ్రైవర్స్ డే సందర్భంగా సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో డ్రైవర్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతో వ్యవహరిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చునని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు అని డ్రైవర్లకు ఈ సందర్భంగా సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం నేరమని తెలిపారు. ఉదయం 5 గంటల నుండి సత్తుపల్లి డిపోలో ప్రతి ఒక్క డ్రైవర్కు గులాబీ పూలు అందజేసి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఆదాయానికి కృషి చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్.సాహితి ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్లపై ఏదులాపురం కమిషనర్ ఎండి మున్వర్ అలీ పర్యవేక్షణ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్?గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి మున్వర్ అలీ, విధుల్లో చేరిన వెంటనే మున్సిపాలిటీ పరిధిలోని నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్లను సందర్శించి పర్యవేక్షణ చేపట్టారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయడంతో పాటు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజాస్వామ్య ప్రక్రియ విజయవంతంగా కొనసాగేందుకు కృషి చేయాలని కమిషనర్ ఎండి మున్వర్ అలీ సూచించారు.



# నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం..

**-టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**

**-ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి**

**-గణతంత్ర వేడుక దినోత్సవ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు**






**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్?లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు.అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీజేపీ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియోగ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేపీ జిల్లా కోశాధికారి శ్రీధర్?తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన...









**కల్లూరు-సూర్య మేజర్ న్యూస్**

సుమారు 4 కోట్ల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన....కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ని 9,11,13,15,1,2, 7,8, 3,4 వార్డుల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి కల్లూరు మున్సిపాలిటీ ప్రజలను నే రుగా కలుసుకుంటూ వారి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు . కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 4 కోట్ల రూపాయలు నిధులతో పడమర లోకవరం, పుల్లయ్య బంజర రోడ్ బొడ్డు రాయి బజార్, కప్పలబందం రోడ్ బాలాజీ స్కూల్ ఎదురుగా, కప్పలబంధం గ్రామం లో మెయిన్ రోడ్ నందు, కప్పలబంధం గ్రామం లో ఎస్సి కాలనీ లో, హనుమ తండా గ్రామం, కిష్టయ్య బంజార్ గ్రామం లో, ఖాన్ ఖాన్ పేట రావి చెట్టు బంజర్, తిరువూరు రోడ్ మీ సేవా రోడ్ లో నూతన సీసీ రోడ్లు కు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు సహకరిస్తున్న జిల్లా మంత్రులకు నియోజకవర్గ ప్రజల తర పున ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ లు ధన్యవాదాలు తెలిపారు.

# ఏదులాపురం మున్సిపల్ పోరు - కాంగ్రెస్‌లోకి వలసల జోరు!

**- 'చేరికల' జోరుతో కారు బేజారు.. 4వ వార్డులో గులాబీకి షాక్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్?కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్?లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

**-ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ(ఎం)ను ఆదరించండి-సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**




**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**

రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ నాయకురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడే సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో సిపిఎం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, అన్ని వార్డులలో డ్రైనేజీ, వీధిలైట్లు, అంతర్గత రోడ్లు తదితర స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తిరన్న, సంక్రాంతి నర్సయ్య, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యమే కాచిరాజుగూడెంలో ఇంటి పన్నుల భారం...

**-సీపీఎం మండల నాయకులు పొన్నం వెంకటరమణ**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్గత పాలకులు చేసిన తప్పుల వలనే కాచిరాజు గూడెం గ్రామంలో ప్రజలపై ఇంటి పన్నుల భారం అధికంగా పడుతుందని సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకులు పొన్నం వెంకటరమణ అన్నారు.సామాన్యులపై ఇంటి పనుల భారాన్ని తగ్గించాలని కోరుతూ గ్రామపంచాయతీలో తీర్మానం చేసిన కాపీని ఎంపీఓ కొండపల్లి శ్రీదేవికి సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు.ఈ సందర్భంగా పొన్నం వెంకటరమణ మాట్లాడుతూ...గత పాలకులు చేసిన పొరపాట్ల వల్ల గ్రామంలోని ప్రజలు ఇంటి పన్నులు ఇంటి పన్నులు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల పరిషత్ ఆధ్వర్యంలో కొలతలు సేకరించి నిష్పక్షపాతంగా రికార్డులు నమోదు చేసి ఇంటి కొలతల ప్రకారమే ఇంటి పన్నులు వేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ హరి,సీపీఎం నాయకులు పొన్నం మురళి,పొన్నం భాస్కరరావు,అద్దంకి తిరుమలయ్య,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం అండగా ఉంటాం ఆశీర్వదించండి...

**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మున్సిపాలిటీలో విస్తృత పర్యటన**

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఏడు ఎనిమిది తొమ్మిది వార్డులలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు ముందుగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ద్వారకా నగర్ నుండి వీధి వీధి తిరుగుతూ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు వార్డులలో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అప్పటికప్పుడు అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు వార్డులలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ వస్తున్నాయా రావడం లేదా అని ఆరా తీసి వృద్ధులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైరా మునిసిపాలిటీలో సుమారు 70 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కూడా చేశామని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని అలాగే మధిర రోడ్డు నుండి తల్లాడవైపు నూతనంగా మరో రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని మున్సిపాలిటీలో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణం కూడా చేపట్టి మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని రింగ్రోడ్డు సెంటర్ నుండి రిజర్వాయర్ వైపు వెళ్లే మార్గానికి సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశామని. సైడ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా డ్రైనేజీలు నిర్మాణాన్ని కూడా నిధులు మంజూరు చేశామని ఆయన వార్డులోని ప్రజలతో మాట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళల అండగా ఉండాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రచారం చేశారు. మాటూరు పేట బ్రాహ్మణపల్లి వార్డులలో మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో వెంటనే ఫోన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజులలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి స్లాబ్ పనులు చేస్తున్న కూలీలతో కలిసి ఎమ్మెల్యే పని చేయడం లబ్ధిదారుడి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఎమ్మెల్యే పని చేయడం సంతోషంగా ఉందని ఇలాంటి ఎమ్మెల్యే ని ఇంతవరకు చూడలేదని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాజీ





అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్.పనితి సైదులు. పనితి శ్రీను. పమ్మి అశోక్. పోదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్ . మిట్టపల్లి నాగి కొప్పురావూరి శబరి మిట్టపల్లి శ్రీనివాసరావు ఎడ్లపల్లి వీరయ్య పెద్దప్రోలు లక్ష్మయ్య కన్నెగంటి నాగేష్. షేక్ అన్వర్ బత్తుల శ్రీను వేముల రత్నాకర్. గుత్తికొండ వీరబాబు. గుడిమళ్ళ రత్తయ్య. గుడిమల్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగోపతిలో మెగా హెల్త్ క్యాంప్..

**-- పుట్టిన ఊరు కి సేవ చేయటం అదృష్టం.. జడల రవి**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మారుమూల గ్రామంలో పుట్టి ఎవరైనా ఉన్నతమైన స్థాయిలోకి వెళ్లిన వారు గ్రామాన్ని మర్చిపోకుండా పుట్టిన ఊరికి సేవ చేయటం వారి పూర్వజన్మ సుకృతం అని కొణిజర్ల హెడ్ కానిస్టేబుల్ జడల రవి అభిప్రాయపడ్డారు.మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో తమ్మిశెట్టి హస్పటల్,హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ హెల్త్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొణిజర్ల హెడ్ కానిస్టేబుల్ జడల రవి,స్థానిక గ్రామ సర్పంచ్ సవల్ల నాగేశ్వరరావు హాజరై హెల్త్ క్యాంపును,ఈసిజి సెంటర్ ను ప్రారంభించారు. ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిని,పుట్టిన ఊరుని ఎవరు మర్చి పోవద్దని మనం సంపాదించిన సంపాదనలో గ్రామానికి ఎంతో కొంత ఖర్చు చేస్తూ ఏదోరకంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు.కూలి నాలి చేసుకునే నిరుపేద కుటుంబాలు ఖరీదైన వైద్యానికి దూరమవుతున్నారని అలాంటిది మన గ్రామంలో అన్ని వసతులతో కూడిన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని ఈసందర్భంగా నిర్వాహలను కొనియాడారు.ఈభూప్రపంచంలోడబ్బు లేని వారు ఉండొచ్చు కానీ జబ్బు లేని వారు ఎవరూ లేరని ఈ హెల్త్ క్యాంపులో బీపీ,షుగర్,కంటిచూపు,ఇతర జబ్బులకు హైదరాబాద్ యశోద హాస్పిటల్





కి సంబంధించిన డాక్టర్లు గుండె జబ్బు తో పాటు ఎముకల,గైనకాలజీ మరియు జనరల్ మెడిసిన్ సంబంధించిన డాక్టర్లు హాజరై పరీక్షలు నిర్వహించటంతో పాటు,వాసన్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం చాలా సంతోషమని ఈ అవ కాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని వారు కోరారు. హెల్త్ క్యాంపు కు వచ్చిన సుమారు 400 మందికి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి హాస్పిటల్ డాక్టర్ మహేశ్వర రావు,డాక్టర్ రవి,సాయికిరణ్ ప్రియ, ఉమాదేవి,కంటి వైద్య నిపుణులు రేణుక,వెంకటేష్ రామకృష్ణ,ఉప సర్పంచ్ తమ్మిశెట్టి విజయలక్ష్మి,గ్రామ కార్యదర్శి జ్యోతి,మాజీ సర్పంచ్ పొట్లపల్లి జీడియ, సవల ముత్తయ్య,దేరంగుల లక్ష్మయ్య,బండారు మల్లయ్య, సామాజిక సేవా కార్యకర్తలు దునుకు వేలాద్రి,పగడాల నగేష్,శంకర్రావు,కందిబండ రామారావు,హనుమయ్య, బుర్రి కొండయ్య, సాంబయ్య, లింగాలఏసురత్నం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే జనరల్ వార్డులలో పోటీ చేస్తా

**- పార్టీ నిర్ణయమే శిరోధార్యం,- వీరంశెట్టి సీతారాములు**

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**



వైరా మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆదేశిస్తే మున్సిపాలిటీలోని జనరల్ వార్డులలో ఎక్కడి నుంచైనా పోటీ చేసేందు కు కాంగ్రెస్ వైరా పట్టణ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఉన్న ట్లు తెలుస్తుంది. వీరంశెట్టి సీతారాములు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచే స్తున్నారు. ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో అవార్డు నాయకులతో కలిసి ఎన్నో కార్యక్రమాలు పాల్గొని పార్టీని ముందుకు నడిపించేందుకు అందరితో కలిసి ప్రయాణించాడు, ఆపదలో ఉన్న వారికి కూడా అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉండదని భరోసా ఇచ్చాడు, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే జనరల్ వార్డులలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని వీరం శెట్టి సీతారాములు తెలుపుతున్నాడు . ఇదే విషయమ వీరంశెట్టి సీతా రాములు ను వివరణ అడగగ కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి అనుగుణంగా పనిచేస్తానని ,వారు ఆదేశిస్తే జనరల్ వార్డులలో ఎక్కడ నుంచి అయినా తప్పకుండా పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి పోటీ చేస్తానని సీతారాములు తెలుపుతున్నారు.

# గ్రామ పంచాయితీ అభివృద్ధి యే నా లక్ష్యం....

**సర్పంచ్ ఉండం రాఘవులు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 28ఊమండల పరిధిలోని గుట్టకిందగుంపు గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని సర్పంచ్ ఉండం రాఘవులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో గ్రామ సమీపంలో ఉన్న సమ్మక్క సారలమ్మ దిమ్మెల వద్ద మట్టి తోలించి జాతరకు ఏర్పాట్లను చేశారు. అలాగే బురదమయంగా ఉన్న రోడ్లను సిసి రోడ్లుగా మార్చి గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకమును నెరవేరుస్తూ వారికి భరోసాను కల్పించారు. అలాగే ఏ సమస్య ఉన్న గ్రామ అభివృద్ధి కోసం పరిష్కరిస్తానని మంచి పాలన అందించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.





# ఎస్ ఆర్ ఆర్ మైనార్టీ గురుకుల పవేశాల ప్రచార పోస్టర్ విడుదల..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**




సింగరేణిట కారేపల్లి జనవరి 23ఊసింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయతీలోని ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో 2026-27విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్?ను శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ కోఆర్డినేటర్ అరుణకుమారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లు అన్నింటిని అర్హతను బట్టి భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దారా సావిత్రి, ముస్లిం పెద్దలు ఎండి.బాబు, ఎండీ.యాకూబ్ అలీ, తాజుద్దీన్, మతీన్, షఫీ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

**మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మంత్రి పొంగులేటి కార్యాలయఇంచార్జ్ దయాకర్ రెడ్డి.**











ఖమ్మం (సూర్య బ్యూరో)

నేటి దినపత్రిక సూర్య డైరీ, క్యాలండర్ లను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అనుదీప్ , పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జీ దయాకర్ రెడ్డి ఆవిష్కరించారు.ఖమ్మంలో తమ తమ కార్యాలయాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిజాలను నిర్భయంగా వెలికి తీసి, ప్రజలు అధికారుల మన్ననలను పొందుతున్న సూర్య దినపత్రికకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వం్ రావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు,సూర్య దినపత్రిక ఖమ్మం బ్యూరో ఇంచార్జీ పసుపులేటి సత్యనారాయణ,మేడి రమేష్ పాల్గొన్నారు.

# మణుగూరులో భూ మాఫియా

**-రాత్రికిరాత్రే ప్రభుత్వ భూముల బోర్డులు గల్లంతు**
**-తహశీల్దార్ కార్యాలయమే కేంద్రంగానే భూ అక్రమాలు**
**-కాసుల కోసం కబ్జాలు... అధికారులే భాగస్వాములా?**
**- రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ**



**మణుగూరు ఆర్ సి,సూర్య(మెజా రిన్యూస్)-**

మణుగూరులో భూ మాఫియా యథేచ్ఛగా కొనసాగుతోందని, ప్రభుత్వ భూముల విషయంలో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని.. రాత్రికి రాత్రే ప్రభుత్వ భూములకు ఏర్పాటు చేసిన బోర్డులు మాయం కావడం అనేక ప్రశ్నలకు తావిస్తోందని కాసులకు భూములను ధారాదత్తం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు తక్షణమే నిజానిజాలను వెలుగులోకి తేవాలని రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. గతంలో మణుగూరులో తహసీల్దార్‌గా పని చేసిన రాఘవ రెడ్డి హయాంలో ఈ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించి స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఆ భూములు ఏమయ్యాయో ఎవరికీ అర్థం కావడం లేదని, ఆ సమయంలో పెట్టిన ఫ్లెక్సీలు కూడా పూర్తిగా కనిపించకుండా పోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భూములను ఎవరో అక్రమంగా కబ్జా చేశారా.. లేక ఇతర శక్తుల ప్రమేయంతో బోర్డులు తొలగించారా...? అనే విషయాన్ని ప్రస్తుత తహసీల్దార్?తో పాటు జిల్లా కలెక్టర్ నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని సరోజ పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల విషయంలో ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.అధికారులు స్పందించకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవడం ప్రజల హక్కు అని, దీనిపై ఎలాంటి రాజీ ఉండదని పూనెం సరోజ తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, డేరంగుల సుజాత ,కన్నాపురం శైలజ ,బాడిశ పార్వతి ,సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్

**- యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన డైరీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అనుదీప్ శనివారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా నాయకులకు, జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి....

**-మండల విద్యా శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్**
**-ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు...**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

బాలికలు అన్ని రంగాల్లో రాణించి సమాజంలో తగిన గుర్తింపు పొందాలని మండల విద్యా శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థినిలకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు పడాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షబానా, షకీల్ బహువంతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికల సమస్యలు ఎలా అధిగమించాలి అనే అంశం పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో బాలికలకు చదువు చాలా ముఖ్యమని, చదువుతూనే అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా రాణించొచ్చని, ఎన్ని ఇబ్బందులు కలిగిన చదువును నా శ్రద్ధ



చేయవద్దాన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల శాఖ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

### -జిల్లా అధ్యక్షుడు నూతిసత్యనారాయణ గౌడ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఈనెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ తో పాటు మరికొంతమంది కాంగ్రెస్ పార్టీ అనుభూతిపరులు పోటీ చేస్తున్నారని వారి అందరికీ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు సహకరించి ఓటు వేయాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందని , భవిష్యత్తులో సామాజిక న్యాయం పాటిస్తూ నియామక ప్రక్రియలు ఉంటాయని అన్నారు. ఫిబ్రవరి నెలలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో న్యాయవాదుల ముఖాముఖి ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులతో సమన్వయం చేసుకొని న్యాయవాద సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బార్ కౌన్సిల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని న్యాయవాదులకు వివరించారు. సామాజిక న్యాయం పాటిస్తూ పి పి నియామకాలు చేపట్టాలని పలువురు న్యాయవాదులు జిల్లా అధ్యక్షుడు దృష్టికి తీసుకువెళ్లారు దానికి అతను సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నియామకాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ సూర్యదేవర బాలకృష్ణ, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్దన్, జాయింట్ కన్వీనర్ ఆవుల అనురాధ, సీనియర్ న్యాయవాది బత్తుల బసవన్నయ్య,



ఆర్.ఎల్. ఎన్ శాస్త్రి, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు నరేంద్ర స్వరూప్, మాజీ సెక్రటరీ బసవయ్య, నాదెండ్ల వెంకటలక్ష్మి, మద్దెల వెంకటేశ్వర్లు, డోన్వన్ వెంకీయ, నూతలపాటి అప్పారావు, పంబ నాగేశ్వరరావు, యాకూబ్ డోన్వన్ దుర్గ, గుడిసెఅనిల్, అద్దంకి మధు , గజ్జి నరసింహ యాదవ్, ఎరుపుల ప్రవీణ్ భారీ సంఖ్యలో జూనియర్ సీనియర్, మహిళా న్యాయవాదు పాల్గొన్నారు

# విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి..

### -కారేపల్లి కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి

### -కారేపల్లిలో ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి జనవరి 23ఊ కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ,విద్యార్థులు ఉన్నత చదువుల లక్ష్యంగా ముందుకు సాగాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాల వార్షికోత్సవంను ఉత్సహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదం డ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు .ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థలదాత నేదునూరిటవీర రాఘవేంద్రరావులేటుఊ నరేష్, కళాశాల భవన





నిర్మాణానికి విరాళ దాత కుమ్మరి కుంట్లటకుమ్మరి కుంట్ల రాములుఊ నాగేశ్వరరావు,సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు,కారేపల్లి హైస్కూల్ హెచఎం శ్యామ్,లలిత,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ పాల్గొన్నారు.

# సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో రక్త రుగ్మతలకు చికిత్స

### -డాక్టర్ అశోక్ కుమార్



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల బాబు ప్రతినెల రక్తస్రావం అవుతూ ప్లేట్లెట్స్ పడిపోయి ఇబ్బంది పడుతున్న సమయంలో తల్లిదండ్రులు సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించగా అక్కడున్న వైద్య బృందం వెంటనే బోన్ మ్యారో పరీక్షలు నిర్వహించగా అప్లాస్టిక్ అనిమీయ గా నిర్ధారించడం జరిగిందని దీనికి ఆల్లో జెనిక్ బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్ విజయవంతంగా నిర్వహించామనీ,సంవత్సరం అయిన తర్వాత తన ఆరోగ్యం నిలకడగా ఉందని సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ అశోక్ కుమార్ ( హేమాటలజీ ,బి.యం.టి ) ఖమ్మంలో జరిగిన యశోద మెడికల్ సెంటర్ సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హేమటాలజీ , బోన్ మరో ట్రాన్స్ ప్లాంట్ , లుకేమియా , లింఫోమా , మల్టీపుల్ మైలోమ , అప్లాస్టిక్ అనీమియా , తల సేమియా , సికిల్ సెల్ డిసెస్ వంటి రక్త రుగ్మతలకు పెద్దలకు , పిల్లలకు సమగ్ర చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు . ఇప్పటి వరకు 450 పైగా బోన్ మారో ట్రాన్స్ప్లాంటేషన్లు విజయవంతం చేసామన్నారు . దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందించడమే లక్ష్యంగా యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతుందని తెలిపారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ ప్రతినెల నాలుగో మంగళవారం హేమ అంకాలజీ డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు . సంపాదించాల్సిన నెంబర్ 7075172575 . ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ కుమార్ హాస్పటల్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు .

# రుక్కితండ సమీపంలో ట్రాన్స్ ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ

### -విద్యుత్ శాఖ అధికారులకు పిర్యాదు చేసిన రైతులు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని రుక్కితండ గ్రామ సమీపంలో రైతు లాకవత్ ధాన్య పంట చేన్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ వైర్ ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు బాధిత రైతు లాకవత్ ధాన్యా శనివారం విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనాన్ని విద్యుత్ అధికారులు పరిశీలిం చారు. తన తోట ఎండిపోతున్నదని వెంటనే తన పరిస్థితిని ఆలోచించి న్యాయం చేయాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో మండలంలో పలు గ్రామాల్లో వ్యవసాయంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చోరీలు కొనసాగుతున్నాయి. వెంటనే పోలీసులు డ్రాప్ చేసి దర్యాప్తు చేసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ దొంగలను అలా చేయాలని అరెస్ట్ చేయాలని పలువురు రైతులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొమ్ముగూడెం గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన..

### -స్థలం ఇచ్చిన దాతను సన్మానించిన సర్పంచ్ భద్రయ్య

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



**సింగరేణి కారేపల్లి జనవరి24** మండలం కొమ్ముగూడెం గ్రామపం చాయతీ కార్యాలయ భవన్ కు శనివారం సర్పంచ్ కల్తి భద్రయ్య శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన కరపటి వెంకటమ్మ జీపీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. దానిలో కోమ్ముగూడెం పాలకవర్గం ఆధ్వర్యంలో భూమి భూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. స్థదాత కరపటి వెంకటమ్మను పాలవర్గం అభినందించి సన్మానించింది.

ఈసంధర్భంగా సర్పంచ్ కల్తి భద్రయ్య మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పూనెం రమ, కార్యదర్శి లోకేశ్వరి, వార్డు సభ్యులు నగేశ్, శ్రీను, భవాణి, విష్ణుమూర్తి, హరీష్, గ్రామస్తులు సట్టు వీరభద్రం, పెనక సత్యం, పూనెం వెంకటేశ్వర్లు, నర్సింహరావు, ఈసం రాజు, అశోక్, వర్స సీతారాములు, పెనక వెంకన్న, శ్రీను, జగన్, పాయం కోటి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి సంత నిలుపుదల చేయాలని తీర్మానం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిట కారేపల్లి జనవరి 24ఊ కారేపల్లి సంతను వ్యాపారం చేయు టను నిలుపుదల చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మాని ంచినట్లు పంచాయతీ కార్యదర్శి నెహ్రు ఒక ప్రకటనలో తెలిపారు. సంతకు వచ్చు ఆదాయంలో గ్రామపంచాయతీకి 15శాతం చెల్లించాలని, దానిని 2014 నుండి చెల్లించటంలేదని ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం నెం.20 ద్వారా ఆదివారం జరిగే సంత ను నిలుపుదల చేస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు.

# అక్రమంగా తరలుతున్న బెల్లం లారీ పట్టివేత

**-రూ.11 లక్షల విలువైన బెల్లం,పట్టిక ను స్వాధీనం**

**-ఒకరు అరెస్ట్...ఒకరు పరారు...ఇరువురు పై కేసు నమోదు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహారాష్ట్ర నుంచి ఏపీకి అక్రమంగా తరలిస్తున్న బెల్లం లారీని నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు... స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో సీఐ సుంకరి రమేష్ వివరాలను వెల్లడించారు.శుక్రవారం రాత్రి మహారాష్ట్ర నుంచి అంధ్రప్రదేశ్ కు సారా తయారీ కి ఉపయోగించే నల్లబెల్లం తరలిస్తుండుగా... కూసుమంచి మండలం లోని నాయకన్ గూడెం వద్ద దాడులు చేసి పట్టుకున్నారు.అదే సమయంలో తనీఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులకు అనుమానం కలగటంతో లారి ని తనీఖీ చేశారు.నల్లబెల్లం గా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.మహారాష్ట్ర, షిర్డి లాతూరు జిల్లా కు చెందిన షేక్ రసూల్ అనే లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా... కర్ణాటకలోని బీదర్ జిల్లా బసవ కళ్యాణం కు చెందిన వ్యాపారి సహేబాన్ పరారయ్యాడు.ఆయన వద్ద నుంచి 22,420 కిలోల నల్ల బెల్లం,200 కేజీలు పట్టిక,లారీ,మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ



దాదాపు 11 లక్షల వరకు ఉంటుందని తెలిపారు.లారీ విలువ సుమారు పది లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. బెల్లం రెండు ఆటోలో బెల్లమును దిగుమతి చేస్తున్న విషయమును గుర్తించినట్లు తెలిపారు. ఒకరిని అరెస్టు చేయగా... మరొకరు పరారయ్యారు అని తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై.టి.లత, ట్రైనీ ఎస్సై పృధ్విరాజ్, సిబ్బంది శ్రీనివాస్, రామారావు,వెంకటేశ్వర్లు, లాలు,హరీష్,బలరాం, సునీత,లక్ష్మి,సంపూర్ణ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి.....

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు.మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. మనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలి...

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు**

**-గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు.ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి



ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్ ఆవశ్యకత గురించి తెలియజేసిన..

**- అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులకు గేమ్స్ గురించి తెలియజేసిన..సర్పంచ్ వీర ప్రతాప్**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 24ఉకారేపల్లి అంగన్వాడీ కేంద్రంలోని ఒకటి ఏడబ్ల్యుసిలో ఇసిసిఇ నిర్వహించడం జరిగింది.సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ ఆధ్వర్యంలో పిల్లలకి పిల్లల యొక్క తల్లులకి గేమ్స్ నిర్వహించడం జరిగింది.ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఇసిసిఈ ప్రతి నెల నాలుగో శనివారం ఉంటుందని పిల్లలు ఆ నెలలో నేర్చుకున్న కార్యక్రమాలన్నీ ప్రదర్శించడం జరుగుతుందని ప్రీ స్కూల్ యొక్క ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది.అలాగే అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్,సెక్టర్ సూపర్వైజర్ జి.రాధమ్మ,స్కూల్ హెచ్ఎం జాకీర్,విజయ్ కుమారిఆశా వర్కర్లు కుమారి,సరస్వతి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు

**-గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రజల దాహార్తి ని తీర్చేందుకు తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆచాం ్లగూడెం సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ పేర్కోన్నారు.పంచాయతీ లో శనివారం తాగునీటి సరఫరా కు శాశ్వత పైపులైన్ పనులను ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో ప్రజలకు మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు .ప్రతీ ఇంటికి తాగునీటి ని అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అన్ని వీధులలో శుద్ధజలం ను అందించే పనులను శర వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని సూచించారు.సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు పాలకవర్గం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలి

**-టియు సి ఐ.పి ఎస్ సి డబ్ల్యూ రీజియన్ సెక్రటరీ పి సతీష్.**



కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్ )- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని టియు సి ఐ పి ఎస్ సి డబ్ల్యూ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పి సతీష్ డిమాండ్ చేశారు. జరిగిన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పర్యటన సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ విచ్చేస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు . సింగరేణిలో సుమారుగా రెండు దశాబ్దాలకు పైగా సుమారు 30,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు నిరుపేదలైనటువంటి కార్మికులు వివిధ రంగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఈరోజు వరకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరు తినట్లుగా వివరిస్తున్నాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ వేతనాలు చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ కార్మికులను మోసం చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని విమర్శించారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఆనాడు సింగరేణి ప్రాంతంలో పర్యటించినప్పుడు ఒక అపోజిషన్ లీడర్ గా ఉండి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల గాధ చాలా ఉందని వారందరికీ వేతనాలు చాలా తక్కువ అని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వ్యాఖ్యానించిన కిషన్ రెడ్డి ఈరోజు బొగ్గు గనుల శాఖ కేంద్రమంత్రి పదవి చేపట్టి రెండు సంవత్సరాల అయినప్పటికీ ఈ కాంట్రాక్ట్ కార్మికులు గుర్తు రాకపోవడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా కిషన్ రెడ్డి దృష్టి పెట్టి ఈ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధమైన హక్కుల అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల జీతాలపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి

**- కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయాలి...!**
**- వేతనాలు పెంపు పై స్పష్టమైన హామీ ఇవ్వాలని రమేష్ డిమాండ్.**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు పట్టణ కన్వీనర్ భూక్య రమేష్ డిమాండ్ చేశారు. శనివారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన విస్తృత సమావేశాలలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈనెల 24 ,25 తేదీల్లో భద్రాద్రి జిల్లాలో ఉన్న బొగ్గు గనుల వద్ద పర్యటనకు వస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఈ పర్యటన ఎందుకు చేస్తున్నారో ముందుగా కార్మిక వర్గానికి తెలపాలని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధి చెందాలన్నా, లాభాలు రావాలంటే కాంట్రాక్టు కార్మికుల శ్రమ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని, నిరంతరం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడకుండా వేతనాలు పెంచకుండా ఈ పర్యటన ఎందుకు చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులంటే భయమెందుకు అని ప్రశ్నించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి వేతనాలు సమస్యల పట్ల స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం, అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల జీతాల కోసం చర్చించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జీతాలు కోసం మాట్లాడాలని డిమాండ్ చేశారు. లేదంటే కిషన్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని అన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీవితాలు ఆగమవుతున్న సమయంలో కేంద్రంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు వలంబించడం వల్ల, ఫలితంగానే కార్మిక వర్గం అనేక ఇబ్బందులు పాలవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం వస్తున్న సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సమస్యలతో స్వాగతం పలికే విధంగా కిషన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొత్తగూడెం పట్టణ నాయకులు నందిపాటి రమేష్, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, భాస్కర్, సత్యనారాయణ, రాణి, వెంకటేష్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి నూతన కమిటీని అభినందించిన జనక్ ప్రసాద్



**- సత్తుపల్లి జిఎం, ఎమ్మెల్యేలకు పరిచయం చేసిన నేతలు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి కి నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులను ఆ యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అభినందించారు. అలాగే ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర్ రావు, సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్లను,ఏరియా జనరల్ మేనేజర్ కు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కు పరిచయం చేసిన పరిచయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులకు సన్మానం చేశారు. అనంతరం జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. అంతేగాక రాబోయే యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీని మరింత బలోపేతం చేసి,గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, యూనియన్ సమన్వయంతో కలిసి పనిచేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి, ధర్మపురి, కంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, నరేందర్, దాస్, నాగేశ్వర్ రావు, ఆల్బర్ట్, పేతంబరం, వెంకటేశ్వర్లు, రామారావు, అభిషేక్ తదితర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**- ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత**
**- ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి**



కొత్తగూడెం,సూర్య,(మేజర్న్యూస్)- బాల్య వివాహాలను చేయడానికి ప్రభుత్వం నిషేధించిందని, బాల్య వివాహాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి పేర్కొన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ఏకలవ్య స్కూల్ లో పిల్లలకి అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహలతొ పాటు బేటి భావచో, భేటీ పడవో గురించి పిల్లలకు వివరించడంజరిగింది. ఇందులో భాగం గా విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కాలేజీ ప్రిన్సిపాల్ విజయ చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ పద్మ, శైలజ,భాగ్య రేఖ, ముంతాజ్, పిల్లలు పాల్గొన్నారు.

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు




కొత్తగూడెం సూర్య( మేజర్ న్యూస్)-కొత్త గూడెం కార్పొరేషన్ 14 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కర్సస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, భారత దేశం ప్రపంచ దేశాలన్నింటి కన్న అత్యుత్తమ రాజ్యాంగం కలిగిన దేశం అని పేర్కొన్నారు. కాగాదేశంలోఎన్ని కులాలు, మతాలు బిన్న సంస్కృతులు కలిగిన ఉన్న మనమంతా ఒక్కటే, ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు ఇచ్చింది అని అలాంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రాజ్యాంగం ఔన్నత్యాన్ని చాటి చెప్పే ప్రసంగాలు, దేశభక్తి గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నసరత్, శిరీషా, విజయలక్ష్మి, నాజీయా, నీలా, సరస్వతీ, అనితా, జేఫీషా, సల్మా, సుహాన తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారిగా లక్కినేని నియామకం



కొత్తగూడెం సూర్య( మేజర్ న్యూస్ )-ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో జరగనున్న ఎన్నికలకు గాను, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణను ఎన్నికల అధికారిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. లక్కినేని సత్యనారాయణ గతంలో 2018 సంవత్సరంలో జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికలలొ కూడా ఎన్నికల అధికారిగా విజయవంతంగా నిర్వహించిన అనుభవం కలిగి ఉన్నారు. ఎన్నికల నిర్వహణలో ఉన్న అనుభవం, నిష్పక్షపాతత్వం, పారదర్శకతపై ఉన్న విశ్వాసంతోనే ఈ బాధ్యతను మరోసారి అప్పగించినట్లు బార్ కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల్లో సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగుతాయనే నమ్మకాన్ని పలువురు న్యాయవాదులు వ్యక్తం చేస్తున్నారు.

# సైట్ విజిట్ టెండర్లు రద్దు చేయాలి

- సిట్టింగ్ జడ్జి, సీబీఐతో విచారణ జరపాలి
-కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం
-టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్ )– ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణిలో యాజమాన్యం నూతనంగా ప్రవేశపెట్టిన సైట్ విజిట్ టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు కొత్తగూడెంలో పర్యటించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా సిట్టింగ్ జడ్జితో కానీ, సిబిఐ తో కానీ విచారణ జరిపించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో దాదాపు రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ సీఎండీ లేకుండా పని చేస్తోందని అన్నారు. సంస్థాగత తనిఖీలను బలహీనపరుస్తుందని, ఏకపక్ష, రాజకీయంగా నడిచే నిర్ణయాలకు వీలు కల్పిస్తుందని చెప్పారు. సైట్ విజిట్ సర్టిఫికేషన్ సిస్టమ్ కింద ఇవ్వబడిన, ప్రాసెస్ చేయబడిన అన్ని సింగరేణి టెండర్లను (బొగ్గు, సౌర, ఇతరాలు) వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రకాశం ఖని, శ్రీరాంపూర్ ఓబీ, జైపూర్ పవర్ ప్లాంట్ టెండర్లతో సహా 2024 తర్వాత తీసుకున్న అన్ని సింగరేణి టెండర్లు, విధాన మార్పులు, సేకరణ నిర్ణయాలపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రత్యామ్నాయంగా సమగ్ర సిబిఐచే దర్యాప్తు ద్వారా న్యాయ విచారణ జరిపించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన డైరెక్టర్ల మౌనం, నిష్క్రియాత్మకత, ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడంలో వైఫల్యానికి వారిని జవాబుదారీగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. వెంకటేష్ ఖని కోల్ మైన్ ని ప్రైవేట్ వారికి ఇవ్వకుండా సింగరేణి కార్మికుల తోటే నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవలు అందించాలి

- బాలికల దినోత్సవం సందర్భంగా అభినందించిన ఎమ్మెల్యే



లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)– బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవలు అందించడంతోపాటు జన్మనిచ్చిన తల్లిదండ్రులను, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరించిన గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తనను కలిసిన బాలికలకు శుభాకాంక్షలు తెలిపి అందరిని చిరునవ్వుతో పలకరించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు కరిష రత్నకుమారి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలికలు కంటికి రూపం, ఇంటికి దీపం, మమతకు అపురూపమని పేర్కొన్నారు. అంతేగాక నిండు గుండెకు ఆడపిల్ల మణి దీపమని, ప్రతి ఇంటికి ఆడపిల్ల పుట్టడం ఎంతో అదృష్టంగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్ల నట్ట ఇంటి నడుస్తూ ఉంటే లక్ష్మీదేవి నడిచి వస్తున్నట్టుగా ఉంటుందని తెలిపారు. లింగ వివక్ష బాల్యవివాహాలు వంటి సమస్యలను పరిష్కరించడానికి బాలికలకు అవసరమైన మద్దతు ఇవ్వడం ఈరోజున జరుపుకునే ప్రధాన ఉద్దేశ మన్నారు. అంతేగాక కుటుంబాలు సమాజం దేశాన్ని నిర్మించడంలో ఆడపిల్లలు ఎంత ముఖ్యమైన దో తెలియచేశారు. జాతీయ బాలిక దినోత్సవం తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రైవేటు సంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బాలికలందరికీ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి




- జడ్జి దేవులపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు మున్సిఫ్ కోర్టు జడ్జి కీర్తి చందనారెడ్డి అన్నారు. స్థానిక ఎస్టి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నేషనల్ గర్ల్స్ డే సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులలో పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. చదువులో పోటీపడి ఉపాధి సంపాదించి తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థినులపై లైంగిక వేధింపులు కు పాటుపడుతున్నారని, అలాంటి నేరాలలో కఠినమైన శిక్షలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థినిలు బుర్రకథలు, పిట్టలదొరవేశాలు, దేశభక్తి గేయాలు ఆలపించగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాంపెల్లి ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు వీరేందర్, సుజాత, నాగేశ్వరరావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ధారా రమేష్



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాల్?లో ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంఘ భవిష్యత్ కార్యాచరణపై చర్చించడంతో పాటు నూతన పదాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ధారా రమేష్, ప్రధాన కార్యదర్శిగా మూడతనపల్లి శ్రీనివాస్ రావు, కోశాధికారిగా ఆకుల వీరస్వామి, గౌరవ అధ్యక్షులుగా మాదాసు శ్రీనివాస్ వ్యవహరించారు. సభలో భాగంగా మాదాసు శ్రీనివాస్ ని డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఎండిఏ రెహ్మాన్ ని వరంగల్ డివిజన్ గౌరవ అధ్యక్షులుగా, పోలూరు సత్యనారాయణని ఇతర కీలక బాధ్యతలతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎల్ఐసి ఏజెంట్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సంఘం మరింత బలోపేతంగా పనిచేస్తుందని తెలిపారు. సభ్యులంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఎంపి వద్దిరాజు రవిచంద్ర కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గిరిబాబు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలో ఆయనకు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రవిచంద్ర రాజకియాల్లో ఉన్నత స్థాయిలో నిలవాలని, ప్రజాక్షేత్రంలో ఉంటూ సామజిక, రాజకీయంగా ప్రజలకు తన సేవలు అందించాలని లకావత్ గిరిబాబు ఆకాంక్షించారు. ఈ వేడుకలో శాసనమండలి సభ్యులు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా దేవిలాల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజు రవిచంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాపు దంపతులు

- గజమాలతో సత్కరించి ఘన స్వాగతం

కొత్తగూడెం, సూర్య(మేజర్న్యూస్ )–బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు శనివారం భద్రాద్రి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఖమ్మం నుంచి పార్టీ కార్యాలయానికి వచ్చిన రవిచంద్రను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఘనస్వాగతం పలికారు. కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి దంపతులు ఆయనకు పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వీర తిలకం దిద్ది పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. గజమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కూసాని వీరభద్రం, తుమ్మ శీను, పూర్ణచందర్ పాల్గొన్నారు.

